# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ)

# రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్

## కార్యనిర్వాహక సారాంశం

**నేపథ్యం మరియు పరిచయం**

1. జూన్ 2014లో,భారత పార్లమెంటు ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014) అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అను రెండు కొత్త రాష్ట్రాలుగా విభజించారు. ఈ విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. రాష్ట్రంలో కొత్త పరిపాలన కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ, గుంటూరు మధ్య కృష్ణా నది ఒడ్డున రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో గుంటూరు[1] జిల్లాకు చెందిన 24 రెవెన్యూ గ్రామాలు మరియు తాడేపల్లి పురపాలక సంస్థలోని కొంత భాగం ఉన్నాయి. ఈ ప్రాంతంలో మొత్తంగా 53,748 ఎకరాల భూభాగం, సుమారు[2] 1,00,000 మంది జనాభా నివసిస్తున్నారు. 2014లో రాజధాని నగరాన్ని ప్రకటించినప్పుడు ఈ ప్రాంతం ప్రధానంగా వ్యాపార పంటలు పండించే వ్యవసాయ భూమిగా ఉన్నది.
2. రాజధాని ప్రాంతం రవాణా, మౌలిక వసతులతో కూడిన విస్తృత నెట్‌వర్క్ కలిగి ఉంది. రాజధానికి సమీపంలో విజయవాడ, గుంటూరు నగరాల్లో ప్రధాన రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఇవి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలతో అనుసంధానించబడ్డాయి. రోడ్డు మార్గం విషయానికి వస్తే ఈ ప్రాంతం ద్వారా జాతీయ రహదారి-16 (NH-16), జాతీయ రహదారి-65 (NH-65) వెళుతూ ఇక్కడి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తున్నాయి. విజయవాడ నగరానికి సమీపంలో గన్నవరంలో విమానాశ్రయం ఉంది. అమరావతి ప్రాంతం మచిలీపట్నంలో అభివృద్ధి చేయబడుతున్న పోర్టుకు సమీపంలో ఉంది. ఈ ప్రాంతం రవాణా మరియు వాణిజ్య అవకాశాలను కలిగి ఉంది.
3. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(APCRDA)కి రాజధాని నగర నిర్మాణ బాధ్యత అప్పగించబడింది. ఈ నేపథ్యంలో అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్(ACCDP) అమలులోకి వచ్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు మార్చినందున రాజధాని అభివృద్ధి ఆలస్యం అయింది. ఈ మార్పును స్థానికంగా ఉన్న రైతులు తీవ్రంగా వ్యతిరేకించి దీర్ఘకాలంగా నిరసనలు, చట్టపరమైన పోరాటాలు నిర్వహించారు.
4. 2024 జూన్‌లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నగర అభివృద్ధిని మళ్లీ ప్రారంభించింది. దీనికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్(ACCDP)ను రూపొందించింది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 2050 నాటికి 3.5 మిలియన్ల జనాభా నివసించేలా రాజధాని అమరావతి నగరాన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడం. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేయాలని నిర్ణయించబడింది. దీనికి మొత్తం $6.3 బిలియన్లు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. ఇందులో ఫేజ్-1(2025-2029)లో మొత్తం $3.64 బిలియన్ల పెట్టుబడితో ఐదేళ్ల పాటు అమలు చేయాలని ప్రణాళిక రూపొందించబడింది. దీనిని మొత్తం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమం కింద అమలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయబడింది. దీని కార్యాచరణ మూడు ప్రధాన భాగాలుగా విభజించబడింది:

1. అమరావతి నగర పరిధిలో 24 గ్రామాలు, ఒక మునిసిపాలిటీలోని కొంత భాగం, 4 చిన్నపల్లెలు కలిపి మొత్తం 29 నివాస ప్రాంతాలు ఉన్నాయి. ఈ డాక్యుమెంట్‌లో వీటిని "25 గ్రామాలు"గా సూచించబడటం జరుగుతుంది.

2. సెన్సస్ 2011

(i). అమరావతి ప్రభుత్వ సముదాయం అభివృద్ధి(అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్): ₹10,171 కోట్లు ($1.2 బిలియన్లు) పెట్టుబడితో రాష్ట్ర రాజధానిలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, పరిపాలనా సేవలు ఏర్పాటు కోసం భవనాల నిర్మాణం (ii). నగరానికి మౌలిక సదుపాయాల నిర్మాణం: రాజధాని నగరంలో ప్రాథమిక సేవలు అందించేందుకు ₹8,845 కోట్లు($1.1 బిలియన్లు) పెట్టుబడితో పనులు చేపట్టుట (iii). LPS జోన్ శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి: అమరావతి నగరంలో పౌరసదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ₹10,949 కోట్లు ($1.3 బిలియన్లు) పెట్టుబడితో మౌలిక సదుపాయాల అభివృద్ధి. ఏపీసిఆర్డీఏ ఈ ప్రాజెక్ట్ కొరకు అంతర్జాతీయ సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థల నుంచి సహాయాన్ని కోరింది.

5. ACCDP ప్రాజెక్టులో భాగంగా, ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్(P for R) కింద ప్రపంచ బ్యాంక్ మరియు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (రిజల్ట్స్-బేస్డ్ లెండింగ్-RBL ప్రోగ్రామ్ కింద) చెరొక $800 మిలియన్ల సహాయాన్ని అమరావతి నిర్మాణం కోసం అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులతో కలసి ఈ ప్రాజెక్ట్ మొత్తం $1.785 బిలియన్ల పెట్టుబడితో అమలు చేయబడుతోంది. అదేవిధంగా భారత ప్రభుత్వం, న్యూఢిల్లీలోని హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ, ఇతర బహుపాక్షిక ఆర్థిక సంస్థల నుంచి మరిన్ని నిధులు పొందేందుకు చేస్తున్నటువంటి ప్రయత్నాలు తుదిదశకు చేరుకున్నాయి.

6. అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు యొక్క దశ -1కు ప్రపంచ బ్యాంకు (WB), ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) సహకారం అందిస్తున్నాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(AIUDP) కొరకు ప్రపంచ బ్యాంకు, అమరావతి ఇన్‌క్లూజివ్ అండ్ సస్టైనబుల్ క్యాపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (AISCCDP)లకు ఏడీబీ బ్యాంక్ సహకరిస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని మొత్తంగా ఏఐయూడీపీ అని పిలుస్తారు. AIUDP కింద దృష్టి సారించే ప్రధాన అంశాలు ఏమిటంటే..

(ఎ) బలోపేతం చేయబడిన పాలన మరియు ఫైనాన్సింగ్ ఫ్రేమ్‌వర్క్

(బి) సమగ్ర సామాజిక ఆర్థికవృద్ధి మరియు సమాజాభివృద్ధి

(సి) సమగ్రమైన మౌలిక సదుపాయాలు మరియు సుస్థిర పౌరసేవలు అందించుట

**రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్**

7. ఈ యొక్క పునరావాస విధానానికి సంబంధించిన ఫ్రేమ్ వర్క్‌ను(RPF) మొత్తం అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు(ACCDP) కోసం తయారు చేశారు. ఇది AIUDP(ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బ్యాంకుల మద్దతుతో) అలాగే హడ్కో మద్దతుతో కూడిన అనేక కార్యక్రమాలను కలిగి ఉన్న అతి పెద్ద నిధుల ప్రణాళిక- ఈ ఫ్రేమ్ వర్క్ ఏపీసిఆర్డీఏ దశ I కార్యకలాపాలతో సహా ఉప కార్యక్రమాల కోసం పెట్టుబడి, నిర్దిష్టమైన అంశాలతో కూడిన రీ సెటిల్మెంట్ యాక్షన్ ప్లాన్ల తయారీకి మార్గనిర్దేశం చేస్తుంది. బహుళ సంస్థలు, భారత ప్రభుత్వం నుండి పొందిన అన్ని పెట్టుబడులు, నిర్దిష్ట పునరావాస కార్యాచరణ ప్రణాళికలను(RAPలు) సిద్ధం చేయడానికి, అమలు చేయడానికి సూత్రాలు, ప్రక్రియలు, సంస్థాగత ఏర్పాట్లను ఇది సూచిస్తుంది. అలాగే రీసెటిల్మెంట్ పాలసీ ఫ్రేమ్ వర్క్ కింద సమీకరించాల్సిన భూమి కోసం ఇది మొత్తం ఏసీసీడీపీ ప్రాంతానికి వర్తిస్తుంది. ఇప్పటికే సమీకరించిన భూమి కోసం, ప్రజల జీవనోపాధి చర్యలు, ఏపీ సిఆర్డీఏ చట్టం 2014 అనుసరించి వర్తించాల్సిన ఇతర ప్రయోజనాలను, ఎల్పీఎస్ నియమాలు, అవి వర్తించే చోట మునుపటి రీసెటిల్మెంట్ పాలసీ ఫ్రేమ్ వర్క్ విధానం ప్రకారం కొనసాగుతాయి.

8. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం అమరావతిలో భూమిలేని పేదలకు పెన్షన్‌ను నెలకు రూ.2500 నుండి రూ.5,000కి పెంచడం జరిగింది. అదేవిధంగా ఎల్పీఎస్ కింద భూములు ఇచ్చిన రైతులకు వార్షిక కౌలు & భూమిలేని పేదలకు ఇచ్చే పెన్షన్‌ను మరో ఐదు సంవత్సరాల పాటు పొడిగించాలని సిఆర్డీఏ అథారిటీ ఇటీవల తీర్మానం చేసింది. ప్రస్తుత రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ కింద తీసుకున్న ఈ యొక్క నిర్ణయాలు 2018లో ఏపీ సిఆర్డీఏ వెల్లడించిన రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్‌కు అనుబంధంగా కొనసాగుతాయి.
9. రాజధాని నగర అభివృద్ధిలోని దశ 1 కింద వేర్వేరు ప్యాకేజీలలో పనులు చేపట్టబడతాయి అలాగే ఇవి ఉప-కార్యక్రమాలుగా వర్గీకరించబడతాయి. తదనుగుణంగా, పర్యావరణ నిర్వహణ ప్రణాళికలు, అలాగే పునరావాస కార్యాచరణ ప్రణాళికలు వంటి నిర్దిష్ట భద్రతా సాధనాలను విడివిడిగా తయారు చేస్తున్నారు.
10. ఈ అంశంలో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగు సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడింది:

    i) ల్యాండ్ పూలింగ్ పథకం (ఎల్పీఎస్)- రైతులకు, ప్రభుత్వానికి మధ్య భూసమీకరణలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రధాన పద్ధతి

    ii) నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీ- గ్రామకంఠంలో ఉన్న ఆస్తుల విషయంలో ల్యాండ్ పూలింగ్ వర్తించని చోట ఈ విధానం అమలవుతుంది

    iii) LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013- పైన పేర్కొన్న రెండు పద్ధతులు విజయవంతం కానప్పుడు చివరి ప్రయత్నంగా దీనిని అనుసరించవలసి ఉంటుంది.

    iv) భూమిని తీసుకోవడానికి ఉపయోగించే అన్ని విధానాలు జాతీయ చట్టాలు, బహుళ-పార్శ్వ ఏజెన్సీల మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలి. సాధ్యమైనంతవరకు కనీస మొత్తంలో భౌతిక స్థానచలనం ఉండేలా చూసుకోవాలి. అలా జరిగిన వారందరికీ జీవనోపాధిని మెరుగుపరచడానికి లేదా కనీస జీవనోపాధి పునరుద్ధరించడానికి సహాయం చేయాలి.

**అమరావతిలో భూసేకరణ కోసం ఉపయోగించిన పద్ధతులు**

భూ సమీకరణ పద్ధతి (Land Pooling Scheme - LPS)

11. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014 & ఆంధ్రప్రదేశ్ రాజధాని భూ సమీకరణ పద్ధతి(రూపకల్పన & అమలు) నిబంధనలు, 2015 ప్రకారం భూ సమీకరణ హక్కుల పట్టిక ఏర్పాటు చేయబడింది. ల్యాండ్ పూలింగ్ స్కీం 2015లో ప్రారంభించబడింది. దీనికి రైతుల నుండి విశేషమైన స్పందన లభించింది. మొత్తంగా 37,941.58 ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించగా అమరావతి రైతులు 34,568.8 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ స్కీం కింద ప్రభుత్వానికి ఇచ్చారు. దీని ద్వారా అమరావతి అభివృద్ధికి మంచి ఆధారం ఏర్పడింది. దీనికి సంబంధించిన పూర్తి వివరమైన హక్కుల పట్టిక (Entitlement Matrix) అనుబంధం 2లో ఇవ్వబడింది.
12. ఫిబ్రవరి 10, 2025 నాటికి, ఎల్పీఎస్ రైతులు ఆ భూమిపై యాజమాన్య హక్కులకు ఋజువుగా ల్యాండ్ పూలింగ్ యాజమాన్య ధృవీకరణ పత్రాలు(LPOC) పొందారు. దీనికి సంబంధించి దాదాపు 82 శాతం మందికి రిజిస్ట్రేషన్ పూర్తయ్యింది. మిగిలిన రిజిస్ట్రేషన్లను మార్చి 2025 చివరి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ

ప్రక్రియను వేగవంతం చేయడానికి, సిఆర్డీఏ 11 యూనిట్ ఆఫీసులు, తొమ్మిది అదనపు రిజిస్ట్రేషన్ కేంద్రాలను ప్రారంభించింది.

13. రిటర్నబుల్ ప్లాట్లతో పాటు అమరావతిలో భూ యజమానులు ఎల్పీఎస్ నిబంధనల ప్రకారం మే 2015 నుండి సిఆర్డీఏ నుండి వార్షిక కౌలు చెల్లింపుతో పాటు ఇతర ప్రయోజనాలను పొందుతున్నారు. రైతులు వారికి ఇచ్చిన ప్లాట్లను విక్రయించకపోతే, వారు ఈ అదనపు చెల్లింపులు, ఇతర ప్రయోజనాలను మొత్తం పదిహేను సంవత్సరాలపాటు అందుకుంటారు. ఈ మేరకు ఆగస్టు 2, 2024న జరిగిన సిఆర్డీఏ అథారిటీ 36వ సమావేశంలో రైతులకు ఇచ్చే వార్షిక కౌలు నగదు లబ్ధిని ఐదు సంవత్సరాల పాటు పొడిగించేలా తీర్మానం ప్రకటించబడింది.

14. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ(NSP)– ఈ పాలసీ గురించిన సమాచారం అనుబంధం-3లో ఉంచబడింది. గ్రామకంతం ప్రాంతాలలో ప్రభావితమైన నిర్మాణాలు, ఖాళీ భూములు లేదా ఉప ప్రాజెక్టుల కింద మౌలిక సదుపాయాల పనుల కారణంగా ఎల్పీఎస్ ప్రాంతంలో చెల్లాచెదురుగా ఉన్న నివాస గృహాలకు ఇది వర్తిస్తుంది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలోని నిబంధనలు:

(i) భూమికి భూమి

(ii) తరుగుదల విలువను తగ్గించకుండా ప్రస్తుత షెడ్యూల్ రేట్ల వద్ద నిర్మాణాల ధరకు రెండు రెట్ల చెల్లింపు పద్ధతి. ఇతర ప్రయోజనాలలో భాగంగా నిర్మాణ గ్రాంట్, స్థానచలనం అయ్యేందుకు సహకారం అందించబడుతుంది(అనగా ఒక సంవత్సరానికి షిఫ్టింగ్ అలవెన్స్ మరియు జీవనాధార భత్యం అందించబడతాయి). చేతివృత్తులవారు/చిన్న వ్యాపారులకు ఒకేసారి వన్ టైం గ్రాంట్ మొదలైనవి ఇందులో పేర్కొనబడినవి.

ఎల్పీఎస్ కింద పరిహారం అందుకోని పక్షంలో కాలక్రమేణా వారి జీవన పరిస్థితులను రాజధాని నగర పూర్వ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగుపరచడంలో లేదా జీవనోపాధి అవకాశాలు పునరుద్ధరించడంలో సహాయపడటానికి గ్రాంట్ అందించే నిబంధనలు ఇందులో ఉన్నాయి.

15. LARR(ల్యాండ్ అక్విజిషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013 కింద భూసేకరణ - భూమికి హక్కుదారుని హక్కుకు సంబంధించిన వివరాలు అనుబంధం 4లో చేర్చబడినవి. ఎమినెంట్ డొమైన్ డాక్ట్రిన్ సిద్ధాంతాన్ని ఈ విధానంలో చాలా స్వల్పంగా ఉపయోగించారు. ఇప్పటివరకు అమరావతి రాజధాని నగరం కొరకు ఈ చట్టం కింద 134.38 ఎకరాలు మాత్రమే సేకరించబడినవి. ఈ చట్టం యొక్క సమీక్షలో కొన్ని అంతరాలు కనుగొనబడినవి. వీటిలో

(i) నిర్మాణ విలువలు ప్రబలంగా ఉన్న ప్రకారం అంచనా వేయబడతాయి. ప్రామాణిక రేట్ల షెడ్యూల్ (SSR రేట్లు), నిర్మాణాలకు తరుగుదల విలువలు ప్రభావిత ప్రజలకు చెల్లించబడతాయి.

(ii) ఈ చట్టం ప్రకారం సహాయం కోసం అర్హత పొందేందుకు హక్కుదారులు కానివారికి కటాఫ్ తేదీ భూసముపార్జనకు మూడు సంవత్సరాల ముందు కాగా హక్కుదారునికి ఇది ప్రాథమిక నోటిఫికేషన్ తేదీగా నిర్ణయించబడింది.

(iii) ప్రభుత్వ భూములను ఉపయోగిస్తున్న/ఆక్రమిస్తున్న వారికి(ఉదాహరణకు, ఆక్రమణదారులు) ఎలాంటి సహాయం అందించబడదు.

16. ఈ అంతరాలను పరిష్కరించడానికి, ఈ కింద పేర్కొన్న విధంగా రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF) నిబంధనలు రూపొందించబడ్డాయి.

(i) LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్)చట్టం, 2013 నిబంధనల ప్రకారం తరుగుదల విలువను తగ్గించకుండా నిర్మాణాలకు పరిహారం చెల్లించబడుతుంది.

(ii) టైటిల్ హోల్డర్లు కాని వారికి కటాఫ్ తేదీ రాజధాని ప్రాంతాన్ని ప్రకటించిన తేదీ అంటే డిసెంబర్ 8, 2014గా నిర్ధారించడం జరిగింది. టైటిల్ హోల్డర్ల విషయంలో కటాఫ్ తేదీని ప్రాథమిక నోటిఫికేషన్ వెలువడిన తేదీగా గుర్తించడం జరిగింది.

(iii) ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారందరికీ ఈ క్రింది విధంగా ల్యాండ్ పూలింగ్ స్కీం, నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలు వర్తించే నిబంధనల ప్రకారం సహాయం అందించబడుతుంది.

(ఎ) వ్యవసాయ భూములపై ఆధారపడిన వారికి ఎల్పీఎస్ నిబంధనల ప్రకారం స్వల్ప పరిమాణంలో రిటర్నబుల్ ప్లాట్లు మరియు పెన్షన్లు అందించబడతాయి.(పూర్తి వివరాలకై అనుబంధం 2 చూడండి).

(బి) గ్రామాలలోని ప్రభుత్వ భూములలో నివసించే వారికి నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ ప్రకారం వన్ టైం కన్స్ట్రక్షన్ గ్రాంట్ అందించబడుతుంది.(పూర్తి వివరాలకై అనుబంధం 3 చూడండి).

**భూమి యొక్క అవసరముల వివరాలు**

**17.** అమరావతి రాజధాని నగర అభివృద్ధి అను ప్రాజెక్టు పూర్తి చేయడానికి మొత్తం భూమి సేకరణ లక్ష్యం 37,941.58 ఎకరాలు కాగా 34,568.8 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ స్కీం కింద సేకరించబడినవి. ఫిబ్రవరి 10, 2025 నాటికి 134.38 ఎకరాలు LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్)చట్టం, 2013 ద్వారా సేకరించబడ్డాయి.

ఏఐయూడీపీ(AIUDP) మొత్తం వైశాల్యం 12,769 ఎకరాలు కాగా అందులో 5,059.19 ఎకరాలు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రాంతంగా గుర్తించడం జరిగింది.

రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ తయారీ సమయానికి ఏఐయూడీపీ పనుల కోసం భూసేకరణ 95.6 శాతం(4867.991 ఎకరాలు) పూర్తయింది. 4.4 శాతం (222.895 ఎకరాలు) మాత్రమే సమీకరించాల్సి ఉంది.

**హక్కుల పట్టిక(Entitlement Matrix)**

18. అమరావతి క్యాపిటల్ సిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్(ACCDP) కోసం స్వీకరించబడిన రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF) కింద ఒక హక్కుల పట్టికను అభివృద్ధి చేశారు. దీనిలో ప్రాజెక్ట్ ప్రభావిత వ్యక్తులలో అనేక వర్గాలకు సంబంధించిన పరిహారం, సహాయ ప్యాకేజీలకు వివిధ అర్హతలు గుర్తించబడినవి. ఈ అర్హతల పట్టికను రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లో స్వీకరించబడిన ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు.

హక్కుల మాతృక యొక్క సారాంశం క్రింద పట్టిక Aలో ప్రదర్శించబడింది.

**టేబుల్ A: హక్కుల పట్టిక(Entitlement Matrix)**

| | **ల్యాండ్ పూలింగ్ స్కీం** | **LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్)చట్టం, 2013** | **నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్** |
|---|---|---|---|
| **భూమి మరియు ఆస్తి** | * **రిటర్నబుల్ అర్బన్ ల్యాండ్**: ఇచ్చిన భూమిలో 25-30 శాతం వరకు పరిమాణం కలిగిన అధిక | * రెండు విలువలలో అత్యధికమైన దానిని పరిగణించుట: | * వ్యవసాయేతర భూమి (నివాస మరియు వాణిజ్య భూమి) – |

| | | | |
|---|---|---|---|
| | విలువ చేసే రిటర్నబుల్ అర్బన్ ప్లాట్(మెట్ట భూమికి 1250 చదరపు గజాలు మరియు జరీబు భూమికి 1450 చదరపు గజాలు)<br>* **రిటర్నబుల్ అర్బన్ ల్యాండ్**: అసైన్డ్ భూయజమానులకు 250 చదరపు గజాల నుండి 1000 చదరపు గజాల మధ్య వివిధ పరిమాణాలతో కూడిన రిటర్నబుల్ అర్బన్ ల్యాండ్(జున్ 18, 1954కి ముందు మరియు తరువాత) మరియు ఇతర భూ ఆక్రమణదారులు/శివోయిజమదార్లు<br>*ఫీజులు & మూలధన పన్ను లాభం నుంచి మినహాయింపులు | (i) ప్రస్తుత ప్రభుత్వ మార్గదర్శక విలువ లేదా<br>(ii) మొదటి నోటిఫికేషన్‌కు మూడు సంవత్సరాల ముందున్న అమ్మకపు లావాదేవీలలో అత్యధిక 50 శాతం యొక్క సగటు.<br>* ఈ విలువను 1.25 రెట్లు గుణించడంతో పాటు 100 శాతం సొలాటియం ఇవ్వబడుతుంది.<br>*మొదటి నోటిఫికేషన్ తేదీ నుండి అవార్డు తేదీ వరకు, మార్కెట్ విలువపై సంవత్సరానికి 12 శాతం గణించి అదనపు మొత్తం ఇవ్వబడుతుంది.<br>* ప్రభావితమైన చెట్లు, నిర్మాణాల విలువకు రెట్టింపు మొత్తాన్ని ఇవ్వబడుతుంది. | గ్రామాల పరిధిలో/R1 జోన్‌లో భూమికి సమానమైన భూమి ఇవ్వబడుతుంది.<br>* వ్యవసాయ సముదాయాలలో విడిపోయి ఉన్న నివాస నిర్మాణాలు – పునరావాస కాలనీలో 500 చదరపు గజాల వరకు సమానమైన భూమి ఇవ్వబడుతుంది.<br>* ఇంటి/నిర్మాణాల అంచనా విలువకు రెండింతలు (ఆర్& బీ నిబంధనల ప్రకారం) తరుగుదల కుదించకుండా ఇవ్వబడుతుంది. |
| **జీవనోపాధి/పునరావాసం మరియు రీ సెటిల్మెంట్** | * **వార్షిక కౌలు** (వ్యవసాయ భూమి నుండి వచ్చే రాబడి ఆధారంగా ఈ యొక్క యూనిట్ ఖర్చు రేటు అంచనా వేయబడింది) -<br>10 సంవత్సరాలకు, 10 శాతం వార్షిక పెరుగుదలను ప్రభుత్వం ఆమోదించగా ఇప్పుడు ఈ లబ్ధి మరోమారు వార్షిక పెరుగుదల లేకుండా మరో 5 సంవత్సరాలకు పొడిగించబడింది.<br>*ఒక ఎకరా కన్నా తక్కువ భూమిని కోల్పోయిన వారికి, ఒక ఎకరానికి సమానమైన కౌలు చెల్లించబడుతుంది.<br>* వన్ టైం వ్యవసాయ రుణ మాఫీ రూ.1,50,000 వరకు అందించబడింది.<br>* స్వయం ఉపాధి కోసం పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు వడ్డీ రహిత రుణం పొందే సౌకర్యం కల్పించబడుతుంది.<br>* నిమ్మ, సపోటా, జామ, ఉసిరి మరియు మల్లిలాంటి తోటలకు రూ. 1 లక్ష వన్ టైం అదనపు చెల్లింపు అందించబడుతుంది.<br>* శివోయిజమదారులను భూమిలేని కూలీలుగా పరిగణించి పింఛన్లు అందించబడతాయి. | * వన్ టైం రీ సెటిల్మెంట్/కౌలు: హక్కుల పరిమితులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభావిత కుటుంబాలు/అద్దెదారులకు రూ.5,00,000 అందించబడుతుంది.<br>* జీవనాధార భృతి: ఒక సంవత్సరం పాటు నెలకు రూ.3,000 చెల్లించబడుతుంది.<br>* వన్ టైం రవాణా ఖర్చులకు సహాయం: రూ.50,000 అందించబడుతుంది.<br>*పునర్నిర్మాణం నిమిత్తం సహాయం: పశువులు/గొర్రెలు షెడ్లు/ చిన్నపాటి వ్యాపారాల కోసం రూ.25,000 అందించబడుతుంది.<br>*హస్త కళాకారులు/చిరు వ్యాపారులు/స్వయం ఉపాధి | *వన్ టైం నిర్మాణ గ్రాంట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేదా కనీసం రూ.1,50,000 అందించబడుతుంది.<br>*రవాణా/పునరావాస గ్రాంట్: రూ. 72,217 అందించబడుతుంది.<br>*పశువుల కొట్టాలు/చిన్నపాటి దుకాణాల పునర్నిర్మాణం: రూ. 36,108 అందించబడుతుంది.<br>*హస్త కళాకారులు/చిరు వ్యాపారులు/తదితరులకు రూ. 36,108 అందించబడుతుంది.<br>*జీవనోపాధి నష్ట పరిహారం: సిఆర్డీఏ పెన్షన్ పొందని ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు 10 సంవత్సరాల పాటు నెలకు రూ. 5,000 అందించబడుతుంది.<br>*వన్ టైం పునరావాస భృతి: |

| | | | |
|---|---|---|---|
| | | పొందుతున్న వారికి రూ. 25,000 ఆర్థిక సహాయం కింద అందించబడుతుంది.<br>*పునరావాస భృతి కింద రూ. 50,000 అందించబడుతుంది.<br>*పక్వానికి రాని పంటల తొలగింపు కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం ఇవ్వబడుతుంది.<br>*ప్రాజెక్టు కారణంగా స్థానచలనం పొందిన కుటుంబాలకు ఇందిరా ఆవాస్ యోజన కింద గృహాలు నిర్మించడం జరుగుతుంది. | ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు రూ. 72,217 అందించబడుతుంది.<br>*ప్రాజెక్టు కారణంగా స్థానచలనం పొందిన కుటుంబాలకు జీవనాధార భృతి: 12 నెలల పాటు నెలకు రూ. 4,333 చెల్లించబడుతుంది.<br>*నిర్దేశిత ఒప్పందం కుదుర్చుకున్న 2 నెలల లోపు పరిహారం చెల్లింపు చేయబడుతుంది. |
| **ఇతర లబ్ధి** | * **ఉచిత విద్య మరియు వైద్యం** 2014 డిసెంబర్ 8 నాటికి రాజధాని గ్రామాల్లో నివసించే దారిద్ర్య రేఖకు దిగువన, ఎగువన ఉన్న అన్ని కుటుంబాలకు ఉచిత విద్య మరియు వైద్య సౌకర్యాలు అందించబడతాయి.<br>* **MNREGA ప్రకారం, చట్టంలోని నిబంధనలు, వ్యక్తిగత అర్హతలు, డిమాండ్ అవసరాన్ని అనుసరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి 365 రోజులు ఉపాధి కల్పించబడుతుంది.**<br>* ఆర్థికంగా స్వయం సమృద్ధి కోసం **శిక్షణ/నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు** ఏర్పాటు చేయబడతాయి. | | |
| **రాష్ట్రవ్యాప్తంగా అమలు కాబడు సంక్షేమ పథకాలు** | *అర్హత ఉన్న వారికి సామాజిక భద్రతా పింఛన్లు (వృద్ధాప్య, దివ్యాంగల పింఛన్లు మొదలైనవి)<br>*ఇల్లు లేని వారికి స్వల్ప ఖర్చుతో గృహాలు అందించబడతాయి | | |
| గమనిక:<br>*జీవనోపాధి మరియు పునరావాస సహాయం: జీవో.ఎంఎస్ .నెం.350, రెవెన్యూ (ల్యాండ్ అక్విజేషన్) డిపార్ట్మెంట్, తేది: 01.08.2019 ప్రకారం అమలు చేయబడుతుంది.<br>*శివోయిజమదారులు: కౌలు చెల్లింపుల స్థానంలో రాజధాని ప్రాంతంలో భూమిలేని కూలీలకు ఇచ్చే విధంగా నెలసరి పింఛను అందించబడుతుంది.<br>*శివోయిజమదారు అంటే: భూమి యొక్క అసైనుమెంట్ నిర్ణయం తీసుకునే సమయంలో ముందు ఏడాది నుంచి భూమిని ఆక్రమించి ఉండినవాడు.<br>* LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్)చట్టం, 2013 ప్రకారం అందించబడే ప్రయోజనాలకు సంబంధించిన ద్రవ్యోల్బణ వ్యక్తీకరణ సూచి(Inflation Indexation)అంశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలనకు లోబడి ఉంటుంది. | | | |

**3.2024 ఆగస్టు 2న జరిగిన 36వ సిఆర్డిఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, భూ యజమానులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకోబడింది.**

**భూమిలేని పేదల సంక్షేమం కొరకు తీసుకోబడిన చర్యలు**

19. రాజధాని అమరావతి ప్రాంతంలో 2014-15 నాటికి నివసిస్తున్న భూములేని వ్యవసాయ కూలీలు తమ ప్రాథమిక ఆదాయ వనరును కోల్పోయారు, ఎందుకంటే అక్కడి భూములు అమరావతి నగర అభివృద్ధి కోసం సేకరించబడినవి. ఈ యొక్క రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF) ప్రకారం, 15 జులై 2018 నాటికి సిఆర్డిఏ పింఛన్ కొరకు నమోదైన భూమి లేని కుటుంబాలను జీవనోపాధి పునరుద్ధరణ చర్యల అమలుకు సంబంధించి ప్రోగ్రామ్/కార్యక్రమ ప్రభావిత

వ్యక్తులుగా(PAP) పరిగణించడం జరిగింది. పింఛన్, ఇతర జీవనోపాధి సంబంధిత ప్రయోజనాలు ఈ రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF) ప్రకారం నమోదు కాబడిన భూమి లేని కుటుంబాలకు అందించబడతాయి.

అమరావతి ప్రాంతంలో 2018 జులై 15 నాటికి మొత్తం 21,374 భూమి లేని కుటుంబాలు సిఆర్డీఏ ఇచ్చే పింఛన్ కొరకు నమోదయ్యాయి. 2025 ఫిబ్రవరి 1 నాటికి 17,164 కుటుంబాలకు ఈ పింఛన్ అందించడం జరిగింది. ఈ పింఛన్ పొందుతున్న కుటుంబాలలోని వారికి ఉద్యోగాలు లభించడంవల్ల, చట్టపరంగా వారసులు లేని కొందరు పింఛన్ లబ్ధిదారులు మరణించడం వల్ల, అలాగే కొందరు లబ్ధిదారులు భూమి కలిగిన వారితో సంబంధం ఉండటం వల్ల లబ్ధిదారుల సంఖ్య ప్రస్తుతం తగ్గింది. స్థానికంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయం, హైకోర్టు, నాలుగు ప్రధాన విద్యా సంస్థలలో ఉపాధి అవకాశాలు లభించడం వలన, ఇంకా డ్రైవర్లు, ఆఫీస్ అసిస్టెంట్స్, పారిశుధ్య నిర్వహణ వంటి సేవా కార్యకలాపాల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించడం వల్ల కూడా పింఛన్ లబ్ధిదారుల సంఖ్య తగ్గింది.

20. రాజధాని నగర ప్రాంతంలో పనిచేస్తూ నమోదు కాబడిన భూమిలేని కూలీలు క్రింది ప్రయోజనాలను పొందడానికి అర్హులవుతారు:

1.పింఛన్ల చెల్లింపు అనుసరించి ప్రారంభ విధానం ప్రకారం ప్రతి కుటుంబానికి నెలకు రూ.2,500 చెల్లించబడుతుంది. ఈ మొత్తం ఇప్పుడు 15 సంవత్సరాలపాటు (2029-30 వరకు) పొడిగించబడింది. 2024 ఫిబ్రవరి నుండి ఈ పెన్షన్ మొత్తం రూ. 2,500 నుండి రూ. 5,000 వరకు పెరిగింది.

2. స్థానికులకు నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు అందించబడతాయి.

3. విద్యా, వైద్య సేవలు ఉచితంగా అందించబడతాయి.

4. పేదలకు స్వయం ఉపాధి కోసం వడ్డీ రహిత రుణాలను పొందేందుకు అవకాశం ఉంటుంది.

5. NREGA కింద ఉపాధి అవకాశాలు: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ ప్రకారం, చట్టంలోని నిబంధనలు, వ్యక్తిగత అర్హతలు, డిమాండ్ అవసరాన్ని అనుసరించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి 365 రోజులు ఉపాధి కల్పించబడుతుంది.

21. మరొక ముఖ్యమైన విషయం ఏమిటనగా, రాజధాని ప్రాంతంలో 5,048 భూమిలేని కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పింఛన్ రూ. 4,000/- నగదు లబ్ధిని పొందుతున్నాయి. ఈ కుటుంబాలు సిఆర్డీఏ ప్రతి నెలా భూమి లేని పేదలకు అందించే రూ.5,000 నగదు లబ్ధిని సైతం అందుకుంటున్నాయి. దీనితో పాటు 2018లో రాజధాని ప్రాంతంలో నివసిస్తున్న మహిళలే కుటుంబ పెద్దగా ఉన్నటువంటి కుటుంబాలు, ఒంటరి మహిళలు, ఎస్సీ, ఎస్టీల కుటుంబాలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక రోగాల బాధితులను ప్రభుత్వం గుర్తించింది. వీరందరికీ ఈ రెండు పింఛన్లు అందిస్తూ ప్రభుత్వం సహాయం చేస్తోంది.

22. భూమి లేని పేదలలో అత్యంత దుర్బలమైన పరిస్థితులలో ఉన్నవారు:

భూమిలేని కుటుంబాలలో కింద పేర్కొన్న వారు అత్యంత దుర్బలమైన పరిస్థితులలో ఉన్నవారిగా గుర్తించారు:

(i) మహిళలే కుటుంబ పెద్దగా ఉన్న కుటుంబాలు

(ii). కుటుంబ సభ్యులలో దివ్యాంగులు ఉన్నటువంటి కుటుంబాలు

(iii). కుటుంబ సభ్యులలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలు

(iv). పని చేయలేనటువంటి పరిస్థితులలో ఉండి 60 సంవత్సరాలు పైబడిన వయస్సు ఉన్న వృద్ధులు ఉన్న కుటుంబాలు

(v). ఆర్థిక ఆదాయం లేకుండా పూర్తిగా సిఆర్డీఏ పింఛన్‌పై ఆధారపడిన కుటుంబాలు

(vi). వీరి జీవనోపాధి పూర్తిగా సిఆర్డిఏ పింఛన్‌పై ఆధారపడి ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు.

ఈ ప్రమాణాల ప్రకారం, 2018లో 857 కుటుంబాలను అత్యంత దుర్బలమైన పరిస్థితులలో ఉన్న వారిగా గుర్తించారు. వీరికి సామాజిక భద్రతా పింఛన్లు, టిడ్కో ఇళ్లు, ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలవంటి ప్రత్యేక సహాయాన్ని అందజేశారు.

స్థానికంగా ఉండే ఫెసిలిటేటర్ల ద్వారా నిరంతరం ఈ కుటుంబాలను పర్యవేక్షిస్తూ, మరిన్ని అవకాశాలు కల్పించి వారి సంక్షేమం, సాధికారతకు చర్యలు తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. భవిష్యత్తులో కూడా ఈ తరహా కుటుంబాలను గుర్తించి, వారికి అదనపు సహాయం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**సంప్రదింపులు మరియు కమ్యూనికేషన్**

23.**సంప్రదింపులు**: 2014 నుండి, రాజధాని నగర అభివృద్ధి ప్రక్రియలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడం ప్రారంభమైనప్పటి నుండి ప్రతి దశలో కూడా ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో విస్తృతమైన సంప్రదింపులు జరిగాయి. మొదట గ్రామాలలో ఇంటింటా వెళ్లి మాట్లాడటం, సామూహిక సమావేశాలు నిర్వహించడం వంటివి ప్రారంభమయ్యాయి. ల్యాండ్ పూలింగ్ స్కీం(LPS) ప్రారంభమైన తరువాత ఇవి మరింత వ్యవస్థీకృతమైన పద్ధతిలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రక్రియలో వందలాది మంది భాగస్వాములయ్యారు.

గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి సమాచారం అందేలా సమాచార కేంద్రాలు(ప్రోగ్రామ్ ఇన్ఫర్మేషన్ సెంటర్స్-PICs) ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో ప్రజలు ఎప్పుడైనా ప్రత్యక్షంగా, లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించారు. ఈ కేంద్రాలలో ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో సంప్రదింపులు నిర్వహించబడ్డాయి. కమ్యూనికేషన్ ప్రచార క్యాంపెయిన్ ద్వారా ప్రజలకు ప్రాజెక్టు గురించి విస్తృత సమాచారం సమాచారం అందించేందుకు ప్రచార పత్రాలు, వార్తాపత్రికలు, రేడియో, వీడియోలు, ఇంటర్నెట్, సోషల్ మీడియా వంటి వివిధ మార్గాలను ఉపయోగించారు. ఈ క్యాంపెయిన్‌లో రాజధాని అభివృద్ధి ప్రక్రియలో ముఖ్యమైన దశల గురించి ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది.

(i). మాస్టర్ ప్లాన్ తయారీ మరియు నోటిఫికేషన్: డ్రాఫ్ట్ కాన్సెప్ట్ ప్లాన్ తయారీ నుండి ఫిబ్రవరి 2016లో మాస్టర్ ప్లాన్ అధికారికంగా ప్రకటించే వరకు విస్తృత స్థాయిలో అమరావతి గ్రామాలలో సంప్రదింపులు జరిగాయి. ఈ ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, తగిన మార్పులు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేసింది.

(ii) రాజధాని అభివృద్ధి కార్యక్రమం & ల్యాండ్ పూలింగ్ స్కీం ప్రకటన: ల్యాండ్ పూలింగ్ స్కీం(LPS)ను అధికారికంగా జనవరి 1, 2015న ప్రారంభించారు. అయితే, దీనికి ముందుగా సెప్టెంబర్ 2014 నుంచే స్థానికులకు విస్తృతంగా సమాచారం అందించేందుకు సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. నూతన రాజధాని నగర అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయడానికి ఏపీ సిఆర్డిఏ వందలాది సమావేశాలు నిర్వహించింది.

ప్రధాన సంప్రదింపుల నిమిత్తం ప్రజల సౌలభ్యం కోసం పగలు, సాయంత్రం సమయాల్లో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేశారు. 2015లో కూడా ఈ విధంగా స్థానికులతో సంప్రదింపులు కొనసాగాయి. ఈ సమావేశాలలో భూ యజమానులకు అధికారులు భూసమీకరణ ప్రక్రియను గురించి వివరించారు. ప్రజల అభిప్రాయాల ఆధారంగా ఏపీ సిఆర్డిఏ భూసేకరణ ప్రణాళికలో మార్పులు చేసింది. వాటిలో ముఖ్యమైనవి ఏమిటంటే..

ప్రభావిత కుటుంబాలకు కొత్త ప్రయోజనాలు & పరిహార ప్యాకేజీలు ప్రకటించింది. ఈ ప్రకటన తర్వాత మొదట ల్యాండ్

పూలింగ్ స్కీంలో చేరవద్దని భావించిన కొంతమంది రైతులు, సంప్రదింపుల తర్వాత ల్యాండ్ పూలింగ్ స్కీంలో చేపట్టిన భూసమీకరణలో తమ భూములు రాజధాని నిర్మాణానికి ఇచ్చారు.

సంప్రదింపుల ద్వారా ఏర్పడిన ముఖ్య మార్పులు: a.జీవనోపాధి పునరుద్ధరణకు ప్రయోజనం కల్పించే ప్యాకేజీలు.

b. మెట్ట, జరీబు భూములకు వేర్వేరు పరిహారం ఇవ్వాలనే రైతుల అభ్యర్థనకు అనుగుణంగా కొత్త ప్యాకేజీలు రూపొందించారు. c. అమరావతి రైతులకు ముంబై, గుజరాత్, సింగపూర్ మొదలైన అభివృద్ధి చెందిన ప్రాంతాలలో నిర్మించిన పలు ప్రాజెక్టులను సందర్శించే అవకాశం కల్పించారు. దీని ద్వారా రైతులు భూసేకరణలో ఉండే సవాళ్లు, అవకాశాలు & ఇబ్బందుల గురించి అవగాహన తెచ్చుకోగలిగారు. ఈ సంప్రదింపుల వ్యవస్థ ద్వారా ల్యాండ్ పూలింగ్ స్కీం పథకం అమలులో పురోగతి జరిగి పారదర్శకంగా & వ్యవస్థీకృతంగా ప్రాజెక్టు అమలు ప్రక్రియ కొనసాగింది.

iii)ల్యాండ్ పూలింగ్ స్కీం(LPS) అమలు: ఈ పథకం అమలులో భాగంగా, రైతులు, భూమిలేని కూలీలతో అధికారులు విస్తృత చర్చలు జరిపారు. రైతులు ఈ పథకంలో చేరే సమయానికి వారికిచ్చే రిటర్నబుల్ ప్లాట్ల యొక్క లే అవుట్స్ నమూనాలు ఖరారు అయ్యాయి. రైతుల అంగీకారం మేరకు ఈ ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ ప్రస్తుతం కూడా కొనసాగుతోంది. 2018 ప్రథమార్ధానికి దాదాపు 30,000 మంది రైతులు ల్యాండ్ పూలింగ్ స్కీం(LPS)లో చేరారు. ఈ పథకంలో చేరిన రైతులు, భూ యజమానులు స్థానికంగా ఉంటే ప్రత్యక్షంగా, లేకపోతే వారు ఉండే చోటికి సమాచారం అందించి అధికారులు సంప్రదింపులు జరిపి ల్యాండ్ పూలింగ్ స్కీం ద్వారా భూసమీకరణ ప్రక్రియ చేపట్టారు.

(iv) LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013 క్రింద సామాజిక ప్రభావ గణన(SIA)పై చర్చలు. రాజధాని నగర అభివృద్ధి కోసం నిర్వహించిన భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఈ చట్టం కింద జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రతి ప్రభావిత గ్రామంలో ఆ యొక్క గ్రామానికి సంబంధించి రాజధాని నిర్మాణం కారణంగా ఏర్పడే ప్రభావంపై చర్చలు నిర్వహించింది. స్థానికులు, రైతులతో మాట్లాడేందుకు ప్రజా సదస్సులు నిర్వహించింది. ఈ చర్చలను స్వతంత్ర సలహాదారులు సైతం నిర్వహించారు. ఈ చర్చల యొక్క సారాంశాలు ఏపీ సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో సైతం వెల్లడించబడినవి. LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013 చట్టం ప్రకారం భూసేకరణ ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలపై అందరికీ సమాచారం తెలియజేయబడింది.

(v) ఫిర్యాదుల పరిష్కారం కొరకు నిరంతరంగా సమావేశాలు - ఏపీ సీఆర్డీఏ అధికారులు ప్రతి శుక్రవారం రైతులు, భూ యాజమానులు, రైతు కూలీల ఫిర్యాదులకు సంబంధించి రాజధాని అమరావతిలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు. ల్యాండ్ పూలింగ్ స్కీం, అమరావతి నగర అభివృద్ధి ఇతర అంశాలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడానికి ఈ సమావేశాలను ప్రతి శుక్రవారం అధికారులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

(vi) కార్యక్రమ సమాచార కేంద్రాలు(PICs) - ఇవి సంబంధిత అధికారులు ఉండే కార్యాలయాలలో స్థాపించబడ్డాయి. వీటిని ప్రజలకు అందుబాటులో ఉండేలా స్థానికంగా ఏర్పాటు చేశారు. ఫిర్యాదులు నమోదు చేసేందుకు అవసరమైన వస్తు సామాగ్రి, డాక్యుమెంటేషన్ సైతం అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంచారు. అమరావతిలో నిర్వహించనున్న అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు కూడా ఇక్కడ అందుబాటులో ఉంచారు. అమరావతి ప్రాంతంలోని ప్రజల సంక్షేమం కొరకు అమలయ్యే సామాజిక భద్రతా కార్యక్రమాలు సిద్ధం చేయబడిన తరువాత ఈ కేంద్రాల వద్ద అలాగే ఆన్‌లైన్‌లో(ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో) అందుబాటులో ఉంచారు.

(vii) సంరక్షించే యంత్రాంగం-ఈ అంశం ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ అందించే ఆర్థిక సహాయం పొందేందుకు అనుసరించవలసిన ముందస్తు అర్హత కనుక స్థానికులతో ప్రాధాన్యతాక్రమంలో సంప్రదింపులు

నిర్వహించబడ్డాయి. సంరక్షించే యంత్రాంగంతో కూడిన సురక్షిత సాధనాలను పూర్తి చేయడం, ఉన్నతమైన వ్యవస్థలను బలోపేతం చేయడం కోసం ఈ పరికరాలు/చర్యలు సిద్ధం చేయబడినవి. సెప్టెంబర్- అక్టోబర్ 2024 మధ్య పర్యావరణ, సామాజిక వ్యవస్థల మూల్యాంకనం(ESSA) సిద్ధం చేయడానికి స్థానికంగా ఉండే ప్రయోజన గ్రహీతలతో ప్రత్యేక సంప్రదింపులు నిర్వహించబడ్డాయి. ఈ మూల్యాంకనం ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ద్వారా అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(AIUDP) కోసం ఒకే విధంగా సిద్ధం చేయబడిన పత్రంగా స్వీకరించబడింది. ఈ యొక్క ముసాయిదాపై వివిధ వర్గాల ప్రయోజన గ్రహీతలతో సంప్రదింపులు నవంబర్ 2024 2వ తేదీన నిర్వహించబడ్డాయి.

(viii) ఈ రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF) తయారీ కోసం 2018లో ప్రత్యేక సంప్రదింపులు నిర్వహించబడ్డాయి. నవంబర్ 2024లో ఈ ఫ్రేమ్‌వర్క్ అప్డేట్ చేసేందుకు మరోసారి ఏపీ సిఆర్డిఏ అధికారులు సంప్రదింపులు జరిపారు.

24. కమ్యూనికేషన్స్ క్యాంపెయిన్- ఏపీ సిఆర్డిఏలో కమ్యూనికేషన్ టీం అమరావతి ప్రాజెక్టు, అభివృద్ధిపై పౌర సంబంధాల ప్రచారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. దీనిలో (i) స్థానిక భాష అయిన తెలుగులో సామాజిక మాధ్యమాల్లో అమరావతి అభివృద్ధి గురించి గణనీయంగా సమాచారాన్ని ప్రచారం చేయడం, అలాగే స్థానికులకు విస్తృతంగా సమాచారాన్ని వివిధ మార్గాలలో అందించడం

(ii) అమరావతి నగర అభివృద్ధి ప్రాజెక్టు, నిధుల కార్యక్రమాలను వివరిస్తూ వీడియోలు, పాంప్లెట్లు, పుస్తకాలు, పోస్టర్లు, బ్యానర్లు, రేడియో, టీవీ ప్రచార కార్యక్రమాలను ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో రూపొందించడం

(iii) తాజా సమాచారంతో వెబ్‌సైట్‌ను తరచుగా అప్డేట్ చేసి సమాచారాన్ని అందుబాటులో ఉంచడం వంటి కార్యకలాపాలు ఉన్నాయి.

25. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(GRM) - రాజధాని అమరావతి నగరానికి సంబంధించి సమర్ధవంతమైన గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థను ఏపీ సిఆర్డిఏ ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ ద్వారా ప్రజానీకం తమ ఫిర్యాదులను నమోదు చేసి పరిష్కారం పొందేందుకు శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ డే, భౌతికంగా ఫిర్యాదుల స్వీకరణ, వెబ్ ఆధారిత వ్యవస్థల ద్వారా ఫిర్యాదుల స్వీకరణ వంటి మార్గాలను అనుసరిస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా:

(i) పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(PGRMS) - ఇది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల కోసం ఏర్పాటు చేసిన సింగిల్ విండో ఆన్‌లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ. దీని ద్వారా అందిన ఫిర్యాదులు సంబంధిత శాఖలకు పంపబడతాయి. రాజధాని అమరావతి సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం నిమిత్తం ఏపీ సిఆర్డిఏకి పంపబడతాయి.

(ii) భౌతికంగా ఫిర్యాదులు స్వీకరించే వ్యవస్థ - ఈ వ్యవస్థలో కాంపిటెంట్ అధికారులు(CA)గా వ్యవహరిస్తున్న వారిని అమరావతిలోని జోనల్ కార్యాలయాల్లో ప్రజానీకం ప్రత్యక్షంగా కలిసి తమ ఫిర్యాదులను అందించవచ్చు. ప్రస్తుతం రాజధాని అమరావతిలోని 26 ఎల్పీఎస్ యూనిట్లను పర్యవేక్షించేందుకు 11 యూనిట్ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి శుక్రవారం తుళ్లూరులోని ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో సిఆర్డిఏ అదనపు కమిషనర్ వారు, కాంపిటెంట్ అధికారులు ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు.

(iii) "పరిష్కారం" ఆన్‌లైన్ వ్యవస్థ- ఇది ఏపీ సిఆర్డిఏ పోర్టల్ ద్వారా నిర్వహించబడుతున్న ప్రత్యేక వెబ్‌సైట్. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో సమర్పించి పరిష్కారం పొందవచ్చు.

26. వీటికి అదనంగా అమరావతిలో కాంపిటెంట్ అథారిటీ అధికారి కార్యాలయాలలో ప్రోగ్రామ్ ఇన్ఫర్మేషన్ సెంటర్ల(PICs)లో తిరిగి ప్రారంభించబడ్డాయి. ఇక్కడ సోషల్ ఫెసిలిటేటర్, ప్రజలకు సమాచారం అందించే వ్యక్తిగా ఉంటారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించడం, అవసరమైన సమాచారం అందించడం కోసం వీరిని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో అమరావతి అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(GRM) గురించి వివరించేలా ఇంగ్లీష్, తెలుగులో బ్రోచర్లు, డాక్యుమెంట్లు, పాంప్లెట్లు అందుబాటులో ఉంటాయి.

27. ఈ విధంగా అనేక మార్గాలలో అమలవుతున్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలో సమగ్రమైన డేటాబేస్, డాక్యుమెంటేషన్, నివేదికలు, ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఉంటుంది. ఫిర్యాదుదారులకు సమాచారం అందజేసే ప్రామాణిక విధానాలను సమీక్షించుకుని ఈ వ్యవస్థను మరింత బలంగా అమలు చేసేందుకు సిఆర్డిఏ అధికారులు కృషి చేస్తున్నారు. లింగ, సామాజిక అంశాల లక్షణాలతో కూడిన ప్రజాపాలనా వ్యవస్థలు, సంబంధిత అంశాలు ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యాచరణను మరింత సమర్థంగా చేసేందుకు సహాయపడతాయి.

**ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసే వ్యవస్థ:**

28. ఏపీ సిఆర్డిఏ కమిషనర్ ఆధ్వర్యంలో విధులు నిర్వహించే అదనపు కమిషనర్లు మరియు డైరెక్టర్లు..ల్యాండ్ పూలింగ్, భూసేకరణ కోసం నియమితులైన కాంపిటెంట్ అధికారుల విధులను పర్యవేక్షిస్తారు. ఈ కాంపిటెంట్ అధికారులతో పాటు, తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు, సర్వేయర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కలిసి ఒక బృందంగా పనిచేస్తారు. వీరు గుంటూరు జిల్లా కలెక్టర్ పరిపాలనా, కార్యనిర్వహణ నియంత్రణలో పని చేయడానికి నియమించబడ్డారు. భూసేకరణ కోసం జిల్లా కలెక్టర్ ప్రామాణిక అధికారి కాగా, పునరావాస & పునరుద్ధరణ (R&R) విధానాన్ని అమలు చేయడానికి సంయుక్త కలెక్టర్, గుంటూరు వారు ప్రోగ్రాం అడ్మినిస్ట్రేటర్‌గా వ్యవహరిస్తారు. అమరావతిలో భూసేకరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 11 మంది నియమిత అధికారులుగా వ్యవహరించే కాంపిటెంట్ అథారిటీ అధికారుల కార్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.

29. ఏపీ సిఆర్డిఏలో పర్యావరణ, సామాజిక నిర్వహణ విభాగం(ESMU) ఏర్పాటుచేయబడింది. ఈ విభాగం రాజధాని అమరావతి అభివృద్ధి కార్యక్రమం యొక్క పర్యావరణ, సామాజిక అంశాలను సమర్థవంతంగా నిర్వహించి.. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ(MoEF & CC), SEIAA- AP, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విధించిన నిబంధనలను పాటించడంలో కృషి చేస్తుంది. అదనంగా ఈ విభాగం రాజధాని అమరావతి నగరంలో పనులు జరిగే సమయంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అమలులో ఉన్న పర్యావరణ నిబంధనల అమలు, సామాజిక అంశాలు, లింగ సమానత్వం, కార్మిక భద్రతకు సంబంధించిన చట్టాలు ఖచ్చితంగా పాటించేలా ఈ విభాగం బాధ్యత వహిస్తుంది.

30. పర్యావరణ, సామాజిక నిర్వహణ విభాగం(ESMU) అమరావతి అభివృద్ధి కార్యక్రమంలో స్థిరత్వం, సామాజిక భద్రత అంశాలను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి రూపొందించారు. ఈ విభాగం ముఖ్యంగా ఈ క్రింది పేర్కొన్న అంశాలను పర్యవేక్షిస్తుంది:

* **పర్యావరణ నిర్వహణ**: పర్యావరణ నిబంధనలు పాటించడం, పర్యావరణానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొనే వ్యూహాలు సమర్థవంతంగా నిర్వహించడం.

***వృత్తిపర ఆరోగ్యం, భద్రత(OHS):** ప్రాజెక్టులోని వివిధ కార్యకలాపాల్లో కార్మికుల భద్రత, ఆరోగ్యాన్ని కాపాడేందుకు OHS ప్రమాణాలను అమలు చేయడం.

***లింగ సమానత్వం**: అమరావతి అభివృద్ధి ప్రాజెక్ట్ ప్రయోజనాల్లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, అలాగే పునరావాస, జీవనోపాధి పునరుద్ధరణ అంశాలలో మహిళల హక్కులను రక్షించడం.

***జీవనోపాధి పునరుద్ధరణ**: ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు  నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సహాయం, ఆదాయ పునరుద్ధరణ వ్యూహాలను అమలు చేయడం.

***సామాజిక భద్రతలు**: ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతంలోని ప్రజల(PAPs) కోసం పునరావాసం, పరిహార చర్యలను పారదర్శకంగా అమలు చేయడం.

***భూమి నిర్వహణ/ల్యాండ్ మేనేజిమెంట్**: భూ సమీకరణకు అనుసరిస్తున్న విధానాలను సమన్వయం చేయడం, ఉదాహరణకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్(LPS), చర్చల ద్వారా అమలయ్యే నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ(NSP), LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013 ప్రకారం భూసేకరణ.

***ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (GRM)**: ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు వివిధ పద్ధతులలో రైతులు, ప్రజల కోసం అనేక మార్గాలను అందుబాటులో ఉంచడం.

31. ఈ యొక్క రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF) అమలు క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే పరిస్థితుల ఆధారంగా వచ్చే నూతన ప్రభావాలు, అవసరమైన మార్పుల ప్రకారం క్రమం తప్పకుండా అప్డేట్ చేయబడుతుంది.